## యోగ పోటిల్లల్లో రెండు బంగారు పతకాలు సాధించిన మాస్టర్ అయిలం సుజాత

**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 4**

ఆగస్టు మూడో తేదీ తిరుపతిలోని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తిరుపతి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అయినా తిరుపతి చిత్తూర్ యోగ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి లోని శ్రీ శివసాయి యోగ సెంటర్ మాస్టర్ అయిలం సుజాతకు రెండు బంగారు పథకాలు మరియు వీరి విద్యార్థిని అయిన యక్షమైత్రి కి బ్యాక్ బెండింగ్ లో మొదటి స్థానం, ఫార్వర్డ్ బెన్డింగ్ లో మూడో స్థానం సాధించింది. యోగ మాస్టర్ అయిలం సుజాత మాట్లాడుతూ.. యోగ వల్ల మన ఆరోగ్యం ఉల్లాసంగా, ఉలాత్సాహంగా ఉంటుంది. అలాగే జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.కావున ప్రతి ఒక్క యోగాను అభ్యసించాలని కోరారు. అలాగే అవార్డులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# వివిధ దుకాణములు తనిఖీలు నిర్వహించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్









**తిరుపతి/పెన్ పవర్/ఆగస్ట్ 04**


ఫుడ్ సేఫ్టీ కమిషనర్ మరియు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ వారి ఆదేశాల మేరకు ఈ రోజు తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ వారు ఆహార సంబంధిత మంటనూనెల పైన వచ్చిన ఫిర్యాదుల మేరకు తిరుపతి నందు వివిధ దుకాణములు తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో భాగంగా తిరుపతి నందు గల ఇందిరా ప్రియదర్శిని వెజిటేబుల్ మార్కెట్ యందు ఉన్న ఆయిల్ హోల్సేల్ దుకాణంలో పామాయిల్ సన్ఫ్లవర్ ఆయిల్ మరియు రైస్ బ్రాన్ ఆయిల్ ని శాంపుల్ గా సేకరించారు మరియు తిరుపతి బైరాగి పట్టడి నందు ఉన్న వివిధ బేకరీ స్వీట్ దుకాణాలను పరిశీలించి వారి తయారీకి ఉపయోగించుచున్న వంట నూనెలను శాంపుల్ గా సేకరించి ల్యాబ్ కు విశ్లేషణ నిమిత్తం పంపించారు అయితే ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ వారు తెలియజేయడమేమనగా నగరంలో హోటల్ రెస్టారెంట్ స్వీట్ దుకాణం యందు వారు ఉపయోగించగా మిగిలిన వంట నూనెలను ప్రభుత్వం గుర్తింపు పొందిన రూకో అనగా కుకింగ్ ఆయిల్ సేకరించే వెండర్ కి మాత్రమే విక్రయించవలసినదిగా ఆదేశించడం అయినది మరియు వారి వద్ద నుండి సంబంధిత రసీదును పొందవలెను ఈ విధంగా సేకరించిన ఆయిల్ రుకో వారు బయో డీజిల్ తయారీ ఉపయోగించుదురు అట్లు కాక గుర్తింపు లేని వర్తకులకు విక్రయించిన ఎడల వారు ఇతర చిరు వ్యాపారస్తులకు విక్రయించే ఆస్కారం కలదు కావున ఎట్టి పరిస్థితులలోనూ వ్యాపారస్తులు గుర్తింపు లేని వారికి యూస్డ్ ఆయిల్ అనగా వాడే ఆయిల్ ను అమ్మరాదని హెచ్చరించడం జరిగింది హోల్సేల్ ఆయిల్ వ్యాపారులు కచ్చితంగా ఆయిల్ ఎచ్చట నుంచి కొనుగోలు చేసింది సంబంధిత ఇన్వాయిసులను కలిగి ఉండాలని తెలిపారు అదేవిధంగా హోల్సేల్ వ్యాపారం నుండి కొనుగోలు చేసే వ్యాపారస్తులు తప్పనిసరిగా రసీదులు పొంది ఆయిల్ కొనుగోలు చేయాలన్నారు రసీదులు లేకుండా ఏ విధమైన ఆయిల్ కలిగి ఉండరాదు బ్రాండెడ్ ఆయిల్ కొనుగోలు చేసి తనగా తగిన రసీదులు పొంది వ్యాపారం నిర్వహించవలసినదిగా సూచించారు రెస్టారెంట్లు స్వీట్ బోండా బజ్జి ఆయిల్ బండి నందు రెండుసార్లకు మించి మరగబెట్టరాదు తదుపరిదానిని వేస్ట్ ఆయిల్ డబ్బానందు పోసి రూపో వారికి విక్రయించుకోవాలన్నారు బేకరీ మరియు స్వీట్ షాప్ వ్యాపారులు ప్యాకెట్ ఐటమ్స్ నందు తప్పనిసరిగా లేబుల్ వివరములు అనగా తయారీ ఎక్స్పైరీ ఎఫ్ ఎస్ ఎస్ ఏ లైసెన్స్ వివరములు ముద్రించిన టువంటి సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే తమ షాపులలో విక్రయించాలి ఏ వివరములు లేని ప్యాకెట్లను విక్రయించరాదు. అటువంటి వారిపై తగిన కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఈ రోజు మొత్తము ఆరు ఆయిల్ శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు పంపడమైనది సదరు రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటా మన్నారు ఈ తనిఖీలలో తిరుపతి జిల్లా ఫుడ్ కంట్రోలర్ జి వెంకటేశ్వరరావు మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి జగదీష్ పాల్గొన్నారు.

# శ్రీవారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ














**తిరుమల/పెన్ పవర్/ఆగస్టు 4**

శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ముందుగా సాయంత్రం సేనాధిపతివారిని ఆలయ మాడవీధుల గుండా ఊరేగింపుగా వసంతమండపానికి వేంచేపు చేశారు. అనంతరం మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణ కారణంగా సోమవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది.

### ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లను వెనక్కి ఇచ్చిన

# అంగన్వాడి వర్కర్లు

**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 4**

అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కావలి ప్రాజెక్టు పరిధిలో 14 సెక్టార్లకు చెందిన అంగన్వాడి వర్కర్లు సోమవారం కావలి సిడిపిఓ ప్రాజెక్టు ఆఫీసులో ప్రభుత్వం ఇచ్చిన సెల్ఫోన్లను వెనక్కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ ను సక్రమంగా పనిచేయక పోవడంతో వర్కర్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఫోను యాప్ల ద్వారా పని భారం విపరీతంగా పెరిగిందని ఫోన్ ను సక్రమంగా పనిచేయకపోవడంతో సెంటర్లో వర్క్ సక్రమంగా జరగక పోవడంతో పని ఎందుకు జరగడం లేదని అధికారుల ఒత్తిడి ఎక్కువైందని దీని వలన వర్కర్లు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అంతేకాకుండా పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని హెల్పర్లు ప్రమోషన్లు గ్రాడ్యూటీ లో మార్పులు జరగడం లేదని ఫోను యాప్ ద్వారా పని భారం పెరిగినందున ఈ పని చేయలేమని రికార్డ్ చేస్తామని వర్కర్లు చెబుతున్నారని గతంలో అంగన్వాడి వర్కర్లు 42 రోజులు సమ్మె చేసినప్పుడు ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పుడు అంగన్వాడిల సమ్మె న్యాయమైనదని మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడిల సమస్యలను పరిష్కరించకుండా పని భారాన్ని పెంచి పనికి తగిన వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, హెల్పర్లకు ప్రమోషన్లు, గ్రాడ్యుటీలో మార్పులు చేయాలని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లగా మార్పు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి కృష్ణయ్య అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు జయంతి, సుభాషిని విజయ లత, రఘు రావమ్మా, సౌజన్య, వజ్రమ్మ తోపాటు అంగనవాడి వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### గంగవరం తహసీల్దార్

# దృష్టికి పలు ప్రజాసమస్యలు



**పలమనేరు, పెన్ పవర్, ఆగస్టు 04**

సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా గంగవరం మండల తహశీల్దార్ రేఖా దృష్టికి పలువురు ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో విన్నవించారు. ఇందులో ముఖ్యంగా చిన్నూరు ఫ్లైఓవర్ వద్ద దశాబ్దాలుగా తమ ఆధ్వర్యంలో గల భూమికి దారి లేకుండా ఓ వ్యక్తి అడ్డగిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని భాదితులు విన్నవించారు. భూమి సర్వే చేసి,తదుపరి చర్యలు తీసుకొంటామని తహసీల్దార్ సమాధానం చెప్పారు.అలాగే కీలపట్ల పంచాయతీ నలసానిపల్లె గ్రామంలో ఓం శక్తి దేవాలయం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిని గుర్తించి,జిల్లా అధికారుల అనుమతి వచ్చిన తరువాత తప్పకుండా కేటాయిస్తామని తహసీల్దార్ సమాధానం చెప్పారు.ఇలా ప్రజల నుండి వచ్చిన వినతులను ఓపిగ్గా వినడంతో బాటు వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను తహసిల్దార్ ఆదేశాలు జారీచేశారు. ఇందులో సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కీలపట్ల పంచాయతీలోని రెండు చోట్ల త్రాగునీటి ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కావాలని తహసిల్దార్ కు విన్నవించారు. ఇలా ప్రజాసమస్యలపై తహసిల్దార్ రేఖా స్పందించిన తీరుపై పలువురు సంతోషం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భూగర్భంలో గ్యాస్ నిక్షేపాల కోసం “మిషన్ అన్వేషణ.



**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 4**

కావలి తీరప్రాంతంలో ఓయన్ జిసి వారు పెట్రోల్, గ్యాస్ నిక్షేపాల కోసం సర్వే చేపట్టారు. ఆ మేరకు త్రవ్వకాలు చేస్తున్న అడ్వంట్ కంపెనీ ప్రతినిధులు సోమవారం కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం సన్నీ వంశి కృష్ణ, మరియు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ను కలిసి వివరాలు తెలిపారు. భూగర్భంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయని ఉద్దేశంతో ఓ యన్ జి సి ఆదేశాల మేరకు జిల్లాలోని సముద్ర తీర మండలాల్లో మిషన్ అన్వేషణ పేరుతో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. కావలి, అల్లూరు, దగదర్తి, బోగోలు, విడవలూరు,కొడవలూరు, జలదంకి, కలిగిరి, వింజమూరు, దుత్తలూరు, తదితర మండలాలలో ఆయిలో నిక్షేపాలు ఉన్నాయని ఓ యన్ జి సి అధికారులు వారు సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు కనుక గ్రామస్తులు రైతులు ప్రతి ఒక్కరూ ఈ యొక్క సర్వే కి మండల తహసిల్దార్ అందరూ సహకరించాలని ఎం సన్నీ వంశీకృష్ణ తెలియపరిచారని అడ్వంట్ కంపెనీ పిఆర్ఓ దూడల సుధీర్ పేర్కొన్నారు.


# దాతృత్వం చాటుకుంటున్న జర్నలిస్టు కందికట్టు నారాయణ



**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 4**

కావలి పట్టణం నివాసులు కీ శే కందికట్టు శంకరయ్య 17 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కోడలు ప్రముఖ పాత్రికేయులు కందికట్టు నారాయణ - శ్యామల దంపతులు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా తుఫాన్ నగర్,జంగాల కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ప్రముఖ పాత్రికేయులు కందికట్టు.నారాయణ కొన్ని సంవత్సరాలుగా తమ యొక్క సంస్థ ద్వారా పేదలకు సేవలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. దానిలో భాగంగానే నేడు వారి తండ్రి కీ శే కందికట్టు. శంకరయ్య జ్ఞాపకార్థంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాత జర్నలిస్టు కందికట్టు నారాయణ కు ధన్యవాదాలు తెలిపారు. వారి తండ్రి శంకరయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

# రేణిగుంట అర్బన్ నూతన ఎస్సైగా నాగరాజు



**రేణిగుంట/పెన్ పవర్/ఆగస్ట్ 4**

రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఎస్సై నాగరాజు సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్సై బదిలీపై శ్రీ సిటీకి వెళ్లడంతో, ఆయన స్థానంలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నాగరాజు నూతన బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లాలో అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్‌గా (ఏఎస్ఐ) సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఆయన, ఇటీవలే పదోన్నతిపై ఇక్కడకు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, తన ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. “రేణిగుంట అర్బన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకే నా ప్రథమ ప్రాధాన్యత. నేరాల నియంత్రణపై, ముఖ్యంగా చోరీల నివారణపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుంది. యువతను తప్పుదోవ పట్టించే వంటి ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు. అలాంటి అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతాం,” అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన, విధి నిర్వహణలో ప్రతిఒక్కరూ తనకు చేదోడు వాదోడుగా నిలిచి, పూర్తి సహకారం అందించాలని కోరారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు తల్లిపాలతోని బిడ్డకు ఆరోగ్యం

**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 4**

శ్రీకాళహస్తి రూరల్ మండలం ముద్దుమూడి అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రగతి స్వచ్ఛంద సంస్థ విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాలు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ ప్రభుత్వము గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నదని క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల్లో తీసుకుని బిడ్డలను సంరక్షించుకోవాలని తెలిపారు .ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ బాలింతలు అంగనవాడి కేంద్రాల్లో అందిస్తున్న సేవలు సక్రమంగా పౌష్టికాహారం వినియోగించుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దనే పెరటి తోటలు పెంచుకుని తక్కువ ఖర్చుతో ఆకుకూరలు కాయగూరలు పండ్లు తీసుకుని ఆరోగ్యం కాపాడుకొని బిడ్డలను ఎలాంటి అనారోగ్యం పాలు కాకుండా చూసుకోవాలని తెలిపారు .విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రతినెలా ప్రతి బిడ్డ ఎత్తుకు తగ్గ బరువు వయసుకు తగ్గ బరువు పెరుగుతున్నారా లేదా అని అంగనవాడి కేంద్రాల్లో పరీక్షించుకోవాలని తెలిపారు వైద్య ఆరోగ్యశాఖ కార్యకర్త రాజేశ్వరి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పక అంగన్వాడీ కేంద్రంలో గర్భం దాల్చిన వెంటనే పేరు నమోదు చేసుకోవాలని ఈ కార్యక్రమం తప్పక







వేసుకోవాలని తెలిపారు తల్లి బిడ్డల సంరక్షణపై ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముద్దుమూడి దొడ్ల మిట్ట ముచ్చువోలు ఉడమలపాడు దొమ్మరపాలెం అంగన్వాడీ కేంద్రాల టీచర్లు కళావతి మాధవి రంగమ్మ



సులోచన దేవి జ్యోత్స్న గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు తరువాత గ్రామంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్లే కార్డ్స్ బ్యానర్లు తల్లిపాల విశిష్టతను తెలిపే విధంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

# అర్జీల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం సరికాదు

## కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 04**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన వినుతుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. ఇందులో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి,ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ లు ప్రజల నుండీ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.మోహన్ కుమార్,ఆర్డీవో శ్రీనివాసులు,డిప్యూటి కలెక్టర్లు విజయలక్ష్మి, ప్రసన్నకుమారి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించి నప్పుడే అధికారులపై విశ్వాసం కలుగు తుందన్నారు.ఇందులో మొత్తం 320 అర్జీలు వచ్చాయని,శాఖల వారీగా అర్జీల వివరాలు రెవిన్యూ శాఖకు సంబంధించి 228, పోలీస్ శాఖ 9, పంచాయతీరాజ్ 3, డిఈఓ 5,వ్యవసాయ శాఖ1,పౌరసరఫరాల శాఖ 2,డిఆర్డిఎ 40, డ్వామా 6,ఏ.పి.ఎస్.పి. డి.సి.ఎల్.3,మున్సిపల్ శాఖ 4,గురుకులం 2, సర్వశిక్షాఅభియాన్ 2, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ 1,అనిమల్ హస్బెండరీ 8,నీటి వనరులు 4,సాంఘీక సంక్షేమశాఖ 1,ఎం పి డి ఓ కార్వేటినగరం 1 అర్జీలు అందాయన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్,ట్రైనీ కలెక్టర్,డి ఆర్ ఓ,ఆర్డిఓ,డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ఎస్సీలకు రిజర్వేషన్ శాతం పెంచాలి

## మాల మహానాడు, బిఎస్పి డిమాండ్

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 04**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తున్నది,ఐక్యంగా ఉండాలని మాల మహానాడు డిమాండ్ చేస్తున్నారని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై పట్టణంలో ని ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ప్రస్తావించారు, అలాగే పలువురు నాయకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు తీరుపై ధ్వజమెత్తారు.ఎన్నికల్లో మాయమాటలు చెప్పి దళితుల ఓట్లు వేయించుకొని,అధికారం కోసం మాత్రమే నరేంద్ర మోడీ,పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు మరియు కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ కొమ్ము కాస్తున్నాయని ఆరోపించారు.నిజంగా చంద్రబాబు నాయుడు కు మాదిగలపైన ప్రేమ ఉంటే ఒకే ఒక సంతకంలో వర్గీకరణ జోలికి వెళ్ళకుండా ఇంటికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం చేసి పేదరికం నుంచి విముక్తి చేయవచ్చు కదా అని నాయకులు నిలుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఒక సున్నితమైన ప్రశ్న ఏమంటే.. హెరిటేజ్ ఫుడ్ కంపెనీలో ఎందుకు మాదిగలకు ఉద్యోగ అవకాశం కల్పించలేదు,ప్రభుత్వ భూములు ఎందుకు మాదిగలకు పంచలేక పోతున్నారు.ఇంటికొక ఉద్యోగం ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. కేవలం ముఖ్యమంత్రి సీటు కోసం మాత్రమే మాదిగలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారు. ఏదో ఒక రోజు మీ రాజనీతిని పసిగట్టి,పార్టీ పూర్తిగా రాజకీయ సమాధి కావడం గ్యారెంటీ అని అన్నారు. తమిళనాడు,పంజాబ్ రాష్ట్రాల్లో వర్గీకరణ చేయకుండా వెనుకబడి ఉన్న మాదిగలకు ప్రత్యేక రిజర్వేషన్ ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్తున్నారు.పంజాబ్ ను ఎందుకు మీరు అనుసరించలేదు. మాదిగలపై ప్రేమ ఉంటే వెంటనే ముఖ్యమంత్రి రాజీనామా చేసి మాదిగ కులస్తులను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీడిమాండ్ చేసింది.మాల కులస్తులలో పేదలు లేరా,మీ లెక్కల ప్రకారం యానాదులలో పేదలు లేరా,మంగలి,చాకలి,వడ్డెర,కమ్మరి కులాలలో పేదలు లేరా కేవలం



ఎస్సీలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు. మీరు ప్రవేశపెడుతున్న వర్గీకరణ రిజర్వేషన్ వల్ల నిరుపేద మాదిగలకు న్యాయం జరగదు, ఉద్యోగాలు రావు ఉన్నతంగా ఆర్థికంగా ఎదిగిన మాదిగలకు మాత్రమే ఈ వర్గీకరణ రిజర్వేషన్లు లాభపడతాయి. అదేవిధంగా మాలల్లో కూడా నిరుపేద మాలలకు న్యాయం జరగదు,కాబట్టి రాజనీతి మెండుగా ఉంటే పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని, ఎస్సీ,ఎస్టీ,పెన్షన్ దారులకు 4వేల నుంచి 10వేల రూపాయలు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ రైతులకు రైతు భరోసా 50 వేల రూపాయలు ఇవ్వాలని,ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా విముక్తి చేయాలంటే మూడు కోట్లు ఆర్థిక సాయం చేయాలని, ఇందులో సగం సబ్సిడీగా ఇచ్చి,ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి సెటిల్మెంట్ పట్టా ఇప్పించి ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. అలాగే త్వరలో శాంతిపురం నుంచి జరిగే రాజ్యాంగ రక్షణ యాత్రకు ప్రతి మాల సోదరులు కలిసి కలిసికట్టుగా వచ్చి రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు కే పి చంద్రకుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో దళిత మహాసభ జిల్లా అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు,బిఎస్పి పార్టీ జిల్లా ఇన్చార్జి శివాడి గోవిందయ్య,మాల మహానాడు పట్టణ అధ్యక్షులు శివకుమార్, ఎంపీ కోటూరు ఎంపీటీసీ రమేష్,సామ్రాజ్ బాబు బాయ్,మాలమహానాడు మండల నాయకులు ఎం.ఎస్.బి.సురేష్,గ్యాస్ భాస్కర్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# వరిలో నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన



**పలమనేరు, పెన్ పవర్, ఆగస్టు 04**

గంగవరం మండల కేంద్రములోని వెలుగు కార్యాలయం నందు సోమవారం రైతులకు వరిలో నీటి యాజమాన్యంపై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ అధికారిని రాఖీబా ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు పాల్గొని మాట్లాడారు. వరిలో నీటి యాజమాన్యం పైన రైతులకు ఆల్టర్నేట్ వెడ్డింగ్ అండ్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. రైతులు వరిలో నీరు అధిక మోతాదులో పెట్టకుండా నాట్లు వేసుకున్న తర్వాత సుమారు రెండు వారాల వరకు నీటిని పొలంలో ఉంచడం వలన కలుపు మొక్కలు నియత్రించ వచ్చని, ఏ.డబ్ల్యు.డి. అనగా నీటి యాజమాన్యాన్ని తగ్గించడం కొరకు వరి పొలాలను క్రమానుకూలంగా ఎండబెట్టడం మరియు తిరిగి నింపడం అన్నది ఏ.డబ్ల్యు.డి ఇరిగేషన్ షెడ్యూలింగ్ టెక్నిక్, ఈపద్ధతిని రైతులు అనుసరించడం వలన 30శాతం వరకు సాగునీరు ఆదా అవుతుందన్నారు. 50 శాతం వరకు మీథేన్ ఉద్గారాల తగ్గించ వచ్చని,15శాతం వరకు ఇంధనాన్ని ఆదా చేసుకోవచ్చని,తక్కువ వ్యాధి దాడి మరియు సమానమైన ఎక్కువ దిగుబడి పొంద వచ్చునని అన్నారు. నేలను ఎల్లప్పుడూ పంటతో కప్పి ఉంచడం వలన సూక్ష్మజీవులు అభివృద్ధి పెంచ వచ్చునని,అలాగే నేల కోతను నియంత్రించ వచ్చునని తెలిపారు. రైతులు పప్పు నవధాన్యాలు తీగజాతి రకాలతో నేలను సాగుచేసి సారంతో పాటు అధిక దిగుబడి నుండి రైతులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మీరాబాయి, మాస్టర్ ట్రైనర్స్ రెడ్డి కుమారి రెడ్డిరాణి, ఆర్.వై.ఎస్.ఎస్. సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# కాణిపాకం లడ్డుపోటును పరిశీలించిన ఈ ఓ పెంచల కిషోర్



**కాణిపాకం/పెన్ పవర్/ఆగస్టు4**

కాణిపాకం దేవస్థానం లడ్డు పోటును కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ సోమవారంఆగస్మితంగా తనిఖీ చేశారు.దేవస్థానం లడ్డు ప్రసాదం పోటునందు తయారీ పద్ధతిపై ఆరా తీయడం జరిగింది,ఈవో మాట్లాడుతూ భక్తులకు రుచికమైన, పరిశుభ్రతతో ప్రసాదాన్ని అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు,ఏఈఓ లురవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్



**తిరుపతి/పెన్ పవర్/ఆగస్టు 04**

కర్ణాటక రాష్ట్ర గవర్నర్ శ్రీ థావర్‌చంద్ గెహ్లోట్ గారు ఈ రోజు తిరుపతి సమీపం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ గారిని మరియు వారి కుటుంబ సభ్యులను తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) అధికారులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు సంప్రదాయ విధానాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ గోపుర నిర్మాణానికి విరాళాలు

**పలమనేరు, పెన్ పవర్, ఆగస్టు 04**

పలమనేరు పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణము మరియు అభివృద్ధి పనులకు సోమవారం దాతలు విరాళం అందించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన లేట్ ఎస్ఆర్.సుబ్రహ్మణ్యం భార్య రిటైర్డ్ టీచర్ సరోజినీ లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు.అలాగే పట్టణానికి చెందిన పుష్పాల వెంకటేశ్వర్లు రూ.5116,పి.రామ్మోహన్రావు భార్య రిటైర్డ్ ఈఓ కృష్ణవేణి 5,116 రూపాయలు దేవస్థాన కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.ఇందులో గ్రూపు దేవస్థానం అధికారి కమలాకర్, భాస్కర్ రెడ్డి,నాయకులు జగన్,హరీష్, సుబ్రహ్మణ్యం, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ శాఖకు విశిష్ట సేవలందించిన పృథ్వి"(జాగిలం) మృతి

## పోలీస్ లాంఛనాల నడుమ ఖననం





**తిరుపతి/పెన్ పవర్/ఆగస్ట్ 04**

తిరుపతి జిల్లా పోలీస్ శాఖకు 24.01.2015 నుండి 08.08.2023 వరకు విశేష సేవలందించి, 2023 లో పదవీ విరమణ పొందిన పృథ్వి అనే పోలీస్ జాగిలం సోమవారం వయో భారంతో సాధారణ మృతి చెందింది. జిల్లా ఎస్.పి శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.ఎస్ గారి ఆదేశాలమేరకు ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు గారు జిల్లా డాగ్ కెనాల్ వద్ద 'పృథ్వి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి గౌరవ వందనం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ శాఖకు పృథ్వి పోలీస్ జాగిలం సేవలు చిరస్మరణీయమని శ్రీనివాస్ రావు అదనపుఎస్పీ గారు కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు. లాబ్రడార్ రిట్రైవర్ జాతికి చెందిన పృథ్వి (హ్యాండ్లర్ ఏ.ఆర్ పీ.సీ.2853 మోహన్) పలు వి.వి.ఐ.పి ల బందోబస్తు విధులు, సి.ఎం బందోబస్తు విధులు, తిరుమల బ్రహ్మోత్సవాలలో సమర్ధంగా విధులు నిర్వహించి పలువురి ప్రశంశలు పొందింది బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినప్పుడు, అంతే కాకుండా అసెంబ్లీ బందోబస్తు విధుల్లో, ఎన్నికల ప్రక్రియ లో బందోబస్తు విధుల్లో, కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంది.

**పృథ్వి జగిలాం సాధించిన విజయాలు:**

బేసిక్ ట్రైనింగ్ నందు 2014 వ సంవత్సరము లో గోల్డ్ మెడలు సాధించినది. ఆల్ లక్నో లో జరిగిన ఇండియా డ్యూటీ మీట్ 2019లో పాల్గొనడం జరిగింది. ఏపీ పోలీస్ డ్యూటీ మీట్ లో 2020లో గోల్డ్ మెడలు సాధినది. పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ చంద్రశేఖర్ డి.ఎస్.పి ఏ.ఆర్, శ్రీ శివారెడ్డి ఆర్.ఐ, శ్రీ.కిష్టయ్య, టీ.టీ.డీ,శ్రీ.మోహన్ రెడ్డి వి.ఐ. టీ.టీ.డీ. బి.డి టీం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాత మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చేసి నిరసన తెలిపిన అంగన్వాడీలు



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 04**

పాత మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చేసి అంగన్వాడీలు నిరసన తెలిపిన తెలిపారు. ఈమేరకు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సి.ఐ. టి.యూ,ఐ.ఎఫ్, టి.యూ,ఏ.ఐ. టి.యు.సి.సంఘాలు అనుబంధ అంగన్వాడి సంఘాల అంగన్వాడి వర్కర్లు,డిపార్ట్మెంట్ ఇచ్చినటువంటి మొబైల్స్ ను, ఐసిడిఎస్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డికి అప్పగించారు.కాలం చెల్లిన ఫోన్లు మాకొద్దు అంటూ,ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని, కనీసవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మినీ సెంటర్ ను మెయిన్ గా చేస్తూ జీవో వెంటనే ఇవ్వాలని, అంగన్వాడి సంఘాలను వెంటనే చర్చలకు ఆహ్వానించాలని,ఏపీ ప్రగతి శీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్,ఐ.ఎఫ్.టి. యూ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆర్.జ్యోతి అన్నారు. సి.ఐ.టి.యూ.జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా అలాగే మూడు సంఘాలకు సంబంధించి నటువంటి అంగన్వాడి వర్కర్లు మొబైల్స్ ఆఫీసులో ఇచ్చారు. సి.ఐ.టి.యూ. నుండి పద్మ, అనసూయ,భారతి అంగన్వాడీ వర్కర్లు తదితరులు హాజరయ్యారు.


## మెలచ్చురుకు బస్సు సౌకర్యం కల్పించండి మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్




**శ్రీకాళహస్తి - పెన్ పవర్,ఆగస్టు 4**

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మెల్లచ్చురు గ్రామానికి విచ్చేసిన సమయంలో గ్రామస్థులు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి శ్రీ కాళహస్తి మండలంలోని మేల్లచ్చురు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా ఆర్టీసి డి.యం తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అక్షింతల కృష్ణా యాదవ్ కు సూచనలు చేసారు. దీంతో వెంకటగిరి బస్సు డిపో మేనేజర్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రస్తుతం బ్రాహ్మణ పల్లె, బి.వి పురం వరకు ప్రస్తుతం నడుస్తున్న బస్సు సర్వీసును మెల్లచ్చురు వరకు పొడిగింపు చెయ్యాలని మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ త్వరలోనే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 04**

చిత్తూరు జిల్లా పలమనేరు అడవి ప్రాంతంలో ఆదివారం కుంకీ ఏనుగులు గస్తీకాశాయి. 8అడవి ఏనుగుల గుంపు టేకుమంద ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారం రావడంతో కృష్ణ,జయంత్, వినాయక్ అనే కుంకీలను శిక్షకులు ఆవైపు తీసుకెళ్లారు. పంటలవైపు రాకుండా అడవి ఏనుగులను కుంకీ ఏనుగులు దారి మళ్లించాయి.అడవి నుంచి వచ్చిన గుంపులో ఓ గున్న ఏనుగు ఉండటంతో వాటిని మళ్లించడం కాస్త కష్టమైందని పలమనేరు డి.ఎఫ్.ఓ.వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎఫ్.ఆర్.ఓ.నారాయణ నేతృత్వంలో అటవీశాఖ అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ షాపు అందుబాటుతో గంటావూరు కాలనీవాసుల హర్షం

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 04**

రేషన్ షాపు అందుబాటు లోకి రావడంతో మున్సిపల్ పరిధిలోని గంటావూరు కాలనీ వాసులు సోమవారం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడిచి నప్పటికీ ఇప్పటిదాకా కాలనీలో చౌక దుకాణం లేక కారణంగా పట్టణంలోని పలు చౌకదుకాణాల వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు తెచ్చుకొనేవారు. అయితే కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందిని గుర్తించిన శాసన సభ్యులు అమరనాథ రెడ్డి కాలనీలోనే షాపును ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.దీంతో తహసీల్దార్ ఇన్బనాథన్ ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణంలోని చౌక దుకాణాలను ఏరియాల వారిగా విభజించి గంటావూరు కాలనీలో ఓషాపు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్నారు.దీంతో ఈనెల బీసీ కాలనీలో చౌక దుకాణం ఏర్పాటు కాగా కాలనీవాసులు నిత్యావసర వస్తువులు పొందుతున్నారు.ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి గంటల తరబడి పట్టణంలోని చౌక దుకాణాల వద్ద నిరీక్షిస్తూ ఇబ్బందులుపడ్డ తమకు షాపును అందుబాటులోకి తేవడం చాలా సంతోషంగా ఉందని పలువురు కార్డుదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు తహసీల్దార్ ఇన్బనాథన్ కు స్థానికులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో టీడీపీ నాయకులు బాబాజాన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఐటీ తిరుపతిని సందర్శించిన ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి




**తిరుపతి/ఏర్పేడు, పెన్ పెన్ పవర్ ఆగస్టు 4**

ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి ఐఐటీ తిరుపతిని సందర్శించి ఇన్స్టిట్యూట్ అధికారులతో, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, డీన్లు మరియు హెచ్ఓడీలతో సంభాషించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ గవర్నర్‌ను కలిసి గత దశాబ్ద కాలంగా ఇన్స్టిట్యూట్ అభివృద్ధిపై పౌనెంట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. గవర్నర్ మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యుడిగా మరియు బిజెపి అధ్యక్షుడిగా తన పదవీకాలంలో, ఆంధ్రప్రదేశ్ విభజన/పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇన్స్టిట్యూట్‌లను మంజూరు చేశారని అన్నారు. నేడు అన్ని సంస్థలు వెలుగులోకి వచ్చి బాగా రాణించడం చూసి ఆయన సంతోషంగా ఉన్నారు. నెప్ 2020 అమలు, పౌచ్ కేసులను సకాలంలో పరిష్కరించడం, పరిశ్రమలతో భాగస్వామ్యంతో మరిన్ని నైపుణ్య అభివృద్ధి కోర్సులను అందించడం, సంస్థ గుర్తించిన ప్రాంతంలో ప్రతి అధ్యాపకుడు సంవత్సరానికి ఒక మొక్కను నాటేలా ప్రోత్సహించడం, మొక్కల కార్బన్ డేటింగ్ మొదలైన వివిధ అంశాలపై ఆయన సంస్థకు సూచించారు. ఒడిశా లోని అనేక విశ్వవిద్యాలయాలకు సందర్శకుడిగా మరియు ఛాన్సలర్‌గా, గవర్నర్ దేశవ్యాప్తంగా ఉన్నత విద్యలో పరిణామాలను తెలుసుకోవడానికి ఒడిశా మరియు ఇతర రాష్ట్రాలలోని అన్ని సంస్థలను సందర్శిస్తున్నారు. తరువాత, ఆయన %॥ఊ% క్యాంపస్‌లో స్థాపించిన టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ ప్రెసిషన్ టెక్నాలజీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ తిరుపతి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ తిరుపతి గౌరవనీయ గవర్నర్‌తో పాటు ఉన్నారు.

## సర్వేపల్లి ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ




**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 4**

వెంకటాచలంలోని కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గాలి రామకృష్ణారెడ్డి, వైస్ చైర్ పర్సన్ అరుణమ్మతో పాటు డైరెక్టర్లను అభినందించిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ....... రైతులు పండించిన పంట నిల్వ కోసం ఏఎంసీ ద్వారా గోదాముల నిర్మాణానికి కృషి చేస్తాం.సెస్ వసూలు ద్వారా గత ఏడాది సర్వేపల్లి ఏఎంసీకి రూ.2.30 కోట్లు ఆదాయం వచ్చింది. 2 శాతం లెక్కన వేసుకుంటే పుట్టికి రూ.380 అవుతుంది. లక్ష ఎకరాల్లో సగటున 4 లక్షల పుట్ల ధాన్యం దిగుబడి వస్తుంది..ఈ లెక్కన ఏఎంసీకి సెస్ రూ.15 కోట్లకుపైగా రావాలి. 2021-23లో రూ.1.61 కోట్లు, 2023-24లో రూ.1.84 కోట్లు మాత్రమే రాబడి వచ్చింది. రెగ్యులర్ ఉద్యోగులు ఇద్దరు మాత్రమే ఉండగా, 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 10 మంది ఔట్ సోర్సింగ్ విధానంలో కొనసాగుతున్నారు. సిబ్బంది కొరత సమస్యను అధిగమించి ఏఎంసీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. సెస్ వసూలు ద్వారా వచ్చిన ఆదాయంతో పొలాల మధ్య రైతులకు అవసరమైన బాటలు, డొంకలు బాగు చేసుకోవచ్చు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి రూ.2.70 కోట్ల అంచనాలతో పలు పనులను ప్రతిపాదించాం.2014-19 మధ్య పొదలకూరులో మార్కెట్ యార్డు ప్రాంగణాన్ని బాగా అభివృద్ధి చేసుకున్నాం. 47 నిమ్మకాయల కొట్లతో పాటు అంతర్గతంగా సిమెంట్ రోడ్లు ప్రహరీ తదితర సౌకర్యాలు ఏర్పడ్డాయి.వరి సాగు చేసే రైతులకు ఆదాయం చాలా తక్కువగా ఉంటోంది. ఎంతో కష్టపడి సేద్యం చేస్తే ఆదాయం రూ.25 వేలు నుంచి 30 వేలు లోపే పరిమితమవుతోంది. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది రైతులే ఉండటం ఆందోళన కలిగించే అంశం. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరైనా సరే రైతు ప్రయోజనాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధిని సేవలో హర్యానా రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలా



**కాణిపాకం /పెన్ పవర్/ ఆగస్టు 4**

హర్యానా రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలా మాజీ గుంటూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ గల్లా జయదేవ్ వరసిద్ధి వినాయక స్వామిని సోమవారం దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో మాజీ కాణిపాకంచైర్మన్.జగన్నాథ్ రెడ్డిసూపర్డెంట్ వాసు,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, హేమాద్రి నాయుడు తదితరులు ఉన్నారు.

# అశేష జనవాహిని సమక్షంలో పండుగ వాతావరణంలో మార్కెట్ యార్డు చైర్మన్ల ప్రమాణ స్వీకారం

## పసుపు మాయమైన గిద్దలూరు -కదలి వచ్చిన అశేష జనవాహిని





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 4**

గిద్దలూరు , కంభం మార్కెట్ యార్డు చైర్మన్లు గా బైలడుగు బాలయ్య, పునూరు భూపాల్ రెడ్డి లు , రాష్ట్ర మంత్రులు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యే లు , అశేషంగా తరలివచ్చిన జనవాహిని సమక్షంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. బైలడుగు బాలయ్య , పునూరు భూపాల్ రెడ్డి అను నేను అంటూ దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అంతకుముందు మంత్రులు ఎమ్మెల్యే లను మార్కెట్ యార్డు సభా వేదిక వద్దకు పూర్ణ కుంభం,సన్నాయి మేళాలు వేదపండితుల మంత్రిచ్చారణల వేదిక వద్దకు వచ్చారు. ఈసందర్బంగా బైలడుగు, పునూరులు ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ముత్తుముల వారి చే తెలుగులో ప్రమాణం చేయించ్చారు.అదేసమయంలో ఉపాధ్యక్షులు, డైరెక్టర్లతో ప్రమాణం చేయించారు. అనంతరం వారికి సర్వమత ప్రార్ధన లతో వేదాఆశీస్సులు అందజేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవం పండుగ వాతావరణం లో జరిగింది , పట్టణంలో రోడ్ల వెంట ఏర్పాటైచేసిన భారీ ఫ్లెక్సీలు, టిడిపి జెండాలతో పట్టణం పసుపుమాయమైయింది. పట్టణం లో ఎక్కడచూసినా జనసందోహమే . ఇసుక వేస్తే రాలనంత జనం ఈకార్యక్రమానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా ప్రమాణం చేసిన బైలడుగు బాలయ్య మాట్లాడుతూ దశాబ్దాల అనంతరం ఈ చైర్మన్ పదవి బీసీలకు దక్కిందని , తనకు ఈపదవికి సిఫార్సు చేసిన ఎమ్మెల్యే ముత్తుముల , సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ తన ఈ పదవి న్యాయంచేస్తానని, ఎమ్మెల్యే ముత్తుముల సహకారం తో మార్కెట్ యార్డును ముందుకు నడిపించి ఆపదవికి వన్నెతెస్తానన్నారు. కంభంచైర్మన్ పునూరు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో యార్డును రైతులకు ఉపయోగకరంగా తీర్చి దిద్దుతానని హామీఇచ్చారు. ప్రమాణస్వీకారం సమయంలో నినాదాలు మిన్ను ముట్టాయి. ప్రమాణం చేసిన యార్డుచైర్మన్లను .మంత్రులు ఎమ్మెల్యే లు అభినందిసంచారు. ఈసందర్భంగా కళాకారుల నాట్య ప్రదర్శన ప్రజలను ఆకట్టుకున్నాయి.

## అండర్ 20 ఇండియా టీముకు ఎంపికైన పలమనేరు అమ్మాయి



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 04**

భారతదేశ స్థాయిలో జరిగే రబ్బీ అండర్ 20 ఇండియా టీముకు చిత్తూరు జిల్లా, పలమనేరు అమ్మాయి ఎంపికయ్యింది.పట్టణంలోని గుడియాత్తం రోడ్డు శ్రీనగర్ కాలనీ వాసులైన నర్ర సురేష్ కుమార్తె నర్ర అక్షయ అండర్ ట్వంటీ రబ్బీ ఇండియా టీముకు సెలెక్ట్ అయినది.సౌత్ ఇండియా నుంచి ఇండియా టీంకు అక్షయ మాత్రమే ఎంపికైనట్లు ఆమె తల్లిదండ్రులు సోమవారం మీడియాతో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులను పలువురు అభినందించారు.

## టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం మెటీరియల్



**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 4**

ఆగష్టు 08వ తేదీన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా టీటీడీకి చెందిన 51 ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు సదరు 51 ఆలయాలకు చేరుకున్నాయి. వరలక్ష్మీ వ్రతం రోజున టీటీడీ ఆలయాలలో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న 51 ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు. ఈ సందర్భంగా సుమంగళి ద్రవ్యాలను సౌభాగ్యవతులకు పంపిణీ చేసేందుకు ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించిన 8 లక్షల గాజులు, 1.40 లక్షల కంకణాలు, 1.40 లక్షల పసుపు దారాలు, 1.40 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను సదరు ఆలయాలకు చేరుకున్నాయి. సదరు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుపతి నుండి పంపిన సౌభాగ్యం మెటీరియల్ ను సౌభాగ్యవతులకు అందించేందుకు ఆయా ఆలయాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## నూతన ఆధార్ సెంటర్‌ను ప్రారంభించిన చెరుకుపల్లి వెంకటరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 4**

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం లో ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట రెడ్డి అన్నారు మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవలను మరింత సులభతరం చేయడం, ప్రజలకు సమయానికి సేవలు అందించడం లక్ష్యంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఆధార్ నమోదు, సవరణ లతో పాటు బయోమెట్రిక్ అప్డేట్స్, ఏదైనా పేర్లు, ఇంటిపేరు అడ్రసు, మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవడం తదితర మార్పు చిన్నపిల్లలకు ఆధార్ చేయించుకోవాలని ప్రజలకు సూచించారు గ్రామ సచివాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం పనిచేస్తుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త తిరుపతయ్య, దుగ్గిరెడ్డి శ్రీను, పులి రాజశేఖర్, బొర్రాజు నారాయణ, ఇండ్ల లక్ష్మణ్, చింతం నాగభూషణ్, ఆధార్ ఆపరేటర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 04**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీలను సత్వరం పరిష్కారించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్ రెడ్డి, పార్థసారధి, మాధురిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించేలా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు.అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న అందరి ఆరోగ్యానికి భరోసా కల్పించాడు

### ప్రతి గ్రామంలో వైద్యుడు, ఇంటింటికి వైద్య సేవలు అన్ని రకాలపరిక్షలు జగనన్న చేసి చూపించాడు
### రాజన్న స్పూర్తితో వైద్య సేవలు అందించిన వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని చరిత్ర మరువదు
### కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాశాలలో అన్ని వసతులు కల్పించాలి
### రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్







**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగష్టు 4**

వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహనరెడ్డి పాలనలో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి భరోసా కల్పించాడని, ప్రతి గ్రామానికి వైద్యుడిని నియమించి అన్ని రకాల పరీక్షలను ఉచితంగా అందించారాని రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వఏరియా వైద్య శాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా వైద్యాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జీవిస్తున్న ప్రతి ఒక్కరి అత్యంత అవసరం,ప్రతి ఒక్కరి కనీస అవసరం వైద్యమని, అందుకోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగనన్న వైద్య రంగానికి పెద్ద పీట వేశారని కొనియాడారు. తండ్రి రాజన్న స్పూర్తితో 108,104 లను, ఇంటింటికి డాక్టర్, అందరికి వైద్య పరీక్షలు, ఖరీదైన మందులను ఉచితంగా అందించారాని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ట్రామా కేర్ సెంటర్, అందరికి అత్యంత అవసరమైన రక్త నిధి కేంద్రాన్ని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలనీ తీర్మానించారు. ప్రభుత్వ వైద్యాశాలలో ఆరోగ్య సేవలకోసం వచ్చే వారిని మదర్ తెరిస్సా స్పూర్తితో ప్రేమపూర్వకంగా పలకరించాలని, రోగులనుండి నగదు వసూలు చేయరాదన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం పశ్చిమాన వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంత ప్రజలకు సరైన వైద్య సేవలు అందిస్తే వారు ఆరోగ్యంగా జీవించి రాష్ట్ర అభివృద్ధిలో బాగా స్వాములు అవుతారని అన్నారు. అనంతరం ఏరియా వైద్య శాలలో అన్ని వసతులు పరిశీలించి, ఆసుపత్రి అభ్యున్నతికి పాటు పడతానన్నారు. ఏరియా వైద్య శాలకు నూతనంగా మంజూరైనా 108వాహనాన్ని ఆయన ప్రారంభించి నడిపారు. ఈ కార్యక్రమంలోవైద్యశాల సూపరిండెంట్ వడిత్య, మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, వైసీపీ నాయకులు కే, ఓబుల్ రెడ్డి,సర్పంచ్ అరుణబాయ్, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సాథీ లో 400 మందికి ఆధార్ కార్డుల మంజూరు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 04**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం సాథీ కార్యక్రమంలో భాగంగా నేటి వరకు 400 మందికి అనాధ పిల్లలకు ఆధార్ కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలియజేశారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా న్యాయ సేవా సహాయకులు, పానల్ న్యాయవాదుల ద్వారా సమాచారం సేకరించి వారికి పూర్తిస్థాయిలో ఆధార్ కార్డు ఇప్పించే కార్యక్రమం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహిస్తోందని ఆయన తెలియజేశారు. అందులో భాగంగా సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒంగోలు పట్టణం లోని కొత్త మార్కెట్ సెంటర్ లోని నక్కల వారి పిల్లలకు ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్డీవో, ఒంగోలు తహసీల్దార్ పి. మధుసూదన్ రావు, బాలల సంక్షేమ అధికారి దినేష్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, న్యాయవాదులు ఎన్. రవికుమార్, రామ సుబ్బారావు, గ్రేస్ కుమారి, రాజేష్ న్యాయ సేవ సహాయకులు పెంటల శ్రీనివాసరావు, సదాశివశాస్త్రి, ఆంజనేయులు, పాటిబండ్ల సతీష్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అభినందించారు. ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని అర్హులైన వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంప్రదించి వారి యొక్క సమస్యల పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

## మార్కెట్ యార్డు కమిటీల ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్తున్న అర్ధవీడు నాయకులు

**అర్థవీడు, పెన్ పవర్, ఆగస్టు 4**

గిద్దలూరు మార్కెట్ యార్డ్ నందు గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డుల కమిటీ ప్రమాణ స్వీకారానికి అర్ధవీడు నుండి తెలుగుదేశం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కంభం మార్కెట్ యార్డ్ చైర్మేన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న భూపాల్ రెడ్డి కి, అర్ధవీడు కు చెందిన మోదాల సుధాకర్ రాకు డైరక్టర్ పదవి ని ఇవ్వడంతో వారికి మద్దతుగా టిడిపి నాయకులు తరలి వెళ్లారు. మోదాల సుధాకర్ రావును డైరెక్టర్ గా నియమించడంతో మండల తెలుగుదేశం నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ తనను కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించడం పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కంభం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సుధాకరరావు తెలిపారు.

